# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# చనిపోయి మరలా బ్రతికిన బాలిక


**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: Janie Forest
**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen



**కథ** 49 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు** Telugu

యాయీరు దేవుని భయము కలిగిన ఒక యూదా మత నాయకుడు. ఒక దినాన్న తాను ఎంతో ప్రేమించే పన్నెండు సంవత్సరముల తన కుమార్తెకు తీవ్రమైన అనారోగ్యం వచ్చింది. ఎవరు కూడా ఆమెను బాగుచేయలేకపోయారు. ఆమె మరణించుటకు సిద్ధంగా ఉంది.



1

యేసు తన కుమార్తెను బాగుచేయగలడని యాయీరు నమ్మి యేసును వెదకుటకు వెళ్ళాడు. తన తోటి యూదా మతనాయకులు యేసును యిష్టపడరను సంగతి తెలిసినను అతడు పట్టించుకొనక తన కుమార్తె మరణించకముందే యేసును కలుసుకొనుటకు బయలుదేరాడు.



2

యేసు చుట్టూ అనేక బహుజనసమూహములు



ఉన్నప్పుడు యాయీరు వచ్చి యేసు పాదముల మీద పడి "నా చిన్నకుమార్తె చావనైయున్నది; నీవువచ్చి నీచేతులను ఆమెపై ఉంచినయెడల ఆమె బ్రదుకుతుంది" అని వేడుకొన్నాడు.

3



యేసు యాయీరుతో వెళ్ళాడు. కాని అక్కడ అనేకమంది జనసమూహములు మీదపడుచున్నందున వారు ముందుకు వెళ్ళలేకపోయారు. ఒక స్త్రీ పన్నెండు సంవత్సరములనుండి రక్తస్రావరోగముతో బాధపడుచు తనకున్నదంతా వైద్యానికే ఖర్చుపెట్టింది. కాని ఆమె రోగము నయము కాలేదు. ఆమె యేసును చూడాలని ఎంతో ఆశించింది.

4



నేను ఆయన (యేసు) వస్త్రములు మాత్రము ముట్టిన బాగుపడుదుననుకొని ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రపు చెంగును ముట్టింది.

5

గొప్ప అద్భుతం జరిగింది, ఆమె స్వస్థపరచబడింది. వెంటనే ఆమె రోగము ఆమెను విడిచిపెట్టినట్లు గ్రహించినది. యేసు-నా వస్త్రములు ముట్టినది ఎవరని అడిగినప్పుడు ఆమె భయముతో యేసు ముందుకు వచ్చి జరిగిన సంగతిని వివరించింది.



6

ఇంతలో సేవకులు యాయీరు యింటినుండి వచ్చారు. వారి ముఖాలు విచారముగా ఉన్నందున జరిగిన సంగతి యాయీరుకు తెలిసిపోయినట్లుంది. నీ కుమార్తె మరణించినదని వారు యాయీరుకు చెప్పారు. ఒకవేళ ఆ స్త్రీ (రక్తస్రావముగల స్త్రీ) ఆలస్యం చేయకుండ ఉండిఉంటే యాయీరు కుమార్తె చనిపోయేది కాదేమో! యాయీరు ప్రియ కుమార్తె మరణించినది.



7

ఆ సంగతిని యేసు వినినప్పుడు యాయీరుతో-"భయపడకుము, నమ్మిక మాత్రముంచుము, నీకుమార్తె బాగుపడుతుంది అని చెప్పాడు." మరణించిన తన కుమార్తె బ్రతుకుతుందని యేసు చెప్పిన మాటలను నమ్మడం యాయీరుకు ఎంత కష్టమైఉంటుంది.



8

యాయీరు యింటిదగ్గర అనేక మంది ఏడ్వడంచూసి యేసు వారితో- "ఈ చిన్నది నిద్రించుచున్నది గాని చనిపోలేదు" అని చెప్పాడు. అందుకు వారు ఆయనను అపహసించారు. ఆ అమ్మాయి చనిపోయినదని వారికి తెలుసు.



9

యేసు వారినందరిని యింటిలోనుండి పంపివేసి ఆచిన్నదాని చెయ్యి పట్టుకొని-చిన్నదానా, లెమ్మని చెప్పగా ఆమె మరలా తిరిగి బ్రతికినది. యాయీరు, అతని భార్య, యేసు యొక్క ముగ్గురు శిష్యులు యేసు ఆ చిన్నదానితో పలికిన మాటలు విన్నారు. ఆ చిన్నది కూడా వినిఉంటుందా?



10

చనిపోయిన ఆ చిన్నది యేసు ఆజ్ఞాపించగానే ప్రాణము తిరిగి వచ్చింది. ఆ చిన్నది వెంటనే లేచి కూర్చున్నది. యేసు ఆ చిన్నదానిని బ్రదికించాడు.



11

జరిగినదానిని చూచి ఆమె తలిదండ్రులు ఆశ్చర్యపోయారు. ఆ చిన్నదానికి తినుటకు ఏదైనా యివ్వమని యేసు వారితో చెప్పాడు. వారు ఎంత సంతోషించి ఉంటారు, ఎంతగా ఆయనకు ఋణపడి ఉంటారు. తన ప్రేమచేత, శక్తిచేత యేసు మరలా ఆ చిన్నదానికి జీవమిచ్చాడు.



12

చనిపోయి మరలా బ్రతికిన బాలిక

ఈ కథను మనము బైబిలులో

మార్కు **5**, లూకా **8** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!